**కలగూరగంప**

# గెలుపు




వంగదేశంలో ప్రసిద్ధవిద్వాంసులు శ్రీ విశ్వనాథ శాస్త్రి, అన్యదేశాలనించి వచ్చిన అనేక విద్వాంసులతో శాస్త్రార్థం సాగిస్తున్నారు. విపక్ష విద్వాంసులకి తాము ఓడిపోతామని స్పష్టంగా స్ఫురించింది. అది సహించలేని ఒక పండితుడు, తాను నములుతున్న తాంబూలాన్ని శాస్త్రిగారి ముఖంమీద ఉమ్మి వేశాడు. శాస్త్రి గారు వెంటనే వెళ్ళి ముఖం కడుక్కుని వచ్చి నవ్వుతూ కూచుని "కొద్ది క్షణాలపాటు శాస్త్రార్థం విషయాంతరంలో నడిచింది కనుక, ఇప్పుడు మూల విషయాన్ని చర్చిద్దాం" అన్నారు.

శాస్త్రిగారు శాస్త్రార్థంలో విపక్షుల్ని పరాజితుల్ని చేసేవారో, స్వయం పరాజితులయ్యేవారో తెలియదు కాని శాస్త్రి గారి ఉదాత్తసహనశీలత ప్రతి పక్షాలవారిని ఒక్కక్షణంలో ఓడించింది. విపక్ష విద్వాంసులు లజ్జితులై వారిని క్షమించమని ప్రార్థించారు.

(పూజ్యులు కీర్తి శేషులు జలసూత్రం రుక్మిణినాథ శాస్త్రిగారి నుంచి విన్న కథ)

---

# పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికలు

**ప్రియదత్త** సకుటుంబ సచిత్ర వారపత్రికలో, పాఠకులు కూడా పాల్గొనడానికి అవకాశం కల్పించే కొన్ని ప్రత్యేకమైన శీర్షికలను ప్రచురిస్తున్నాము. ఈ క్రింద పేర్కొన్న శీర్షికలలో దేనిని గురించైనా పాఠకులు తమ అనుభవాలను అరఠావు పేజికి మించకుండా వ్రాసి పంపవచ్చును. మాకు అందిన రచనలలో ప్రచురణ యోగ్యంగా వున్నవాటిని స్వీకరించి పంపినవారి ఫోటో చిరునామాలతో ప్రచురిస్తాము. ప్రచురించిన ప్రతి రచనకు పారితోషికం అందజేస్తాము.

## శీర్షికలు :

1. మరపురాని సంఘటన.
2. మోసపోయిన సందర్భం.
3. కథకాని కథ. (మీ అనుభవంలోని విచిత్రమైన వింత సంఘటన).
4. టెలివిజన్‌లో మీరు చూస్తున్న సీరియల్స్‌పై మీ అభిప్రాయాలు.
5. మీ ప్రాంతంలో ఏం జరుగుతోంది / జరగడంలేదు.
6. నేను చూసిన మొదటి సినిమా.
7. నాకు నచ్చిన ఉద్యోగం / వృత్తి / వ్యాపారం.
8. మావారితో / ఆవిడతో తొలి పరిచయం.
9. మా ఇంట్లో "చిచ్చర పిడుగు" మీ ఇంట్లో పిల్లలతో జరిగిన మరువలేని అద్భుతమైన అనుభవం.

మీ రచనలను - సంపాదకుడు, ప్రియదత్త సచిత్ర వారపత్రిక, పోస్ట్ బాగ్ నెం. 399, మైలాపూర్, చెన్నై - 600 004. చిరునామాకు పంపగోరుతున్నాము.

**- సం.**